"టెలిగ్రాం సార్!..." అన్న పిలుపు విని తుళ్ళిపడ్డాడు రామం.

"ఎవరికి?" అని తెరుపుగా అడిగాడు.

"మీకే!" అన్నాడు పోస్టుమన్ పరిహాసంగా నవ్వుతూ. సంతకంచేసి టెలిగ్రాము తీసుకొన్నాడు. బహుశః మామయ్యకేమో అనుకున్నాడు. కాగితం బయటకు తీసిచూసే వాని మీద తన పేరు కొట్టవచ్చినట్టు కనబడే సరికి కళ్ళు ఆత్రుతగా ముందుకు సాగిపోయాయి.

"స్టార్టింగ్ బై జనతా ఫర్ రాజమండ్రి. కమ్ టు స్టేషన్—వేణు" అని ఉంది అందులో. ఎవరు వస్తున్నారు? వేణు వస్తుంటే వాడెట్లా టెలిగ్రాము ఇస్తాడు? ... అసలే తుంటరి పిడుగు. ఎందుకు వస్తున్నాడో తెలియదు. చాలా ఆశ్చర్యంగా ఉందే! అనుకున్నాడు రామం.

సరే, స్టేషనుకు పోతే పోయిందేముంది! అని సరిపెట్టుకున్నాడు. అప్పుడు రాత్రి తొమ్మిదిగంటలయింది. రాజమండ్రీ జనతా ఉదయం అయిదింబావు ప్రాంతంలో వస్తుంది. కనుక తెల్లవారుఝామునే లేవాలని నిద్రకు ఉపక్రమించాడు రామం. తెల్లవారకట్ల మెలకువ నస్తే లేపమని వాళ్ళత్తయ్యతో చెప్పాడు. మామయ్య సినిమాకు వెళ్ళాడు కాబోలు! అప్పటికింకా రాలేదు.

నిద్రపోదామని పడుకున్నాడన్నమాటే కాని వేణు మీదకే పోయాయి రామం ఆలోచనలు. తన మామయ్య సూర్యనారాయణ అనంతపురంలో ఉద్యోగం చేస్తున్నప్పుడు తాను ఆర్ట్సు కాలేజీలో ఇంటర్ లో చేరాడు. అప్పుడే వేణుతో పరిచయమైంది. రెండు సంవత్సరాలూ ప్రాణమిత్రులకంటే అధికంగా (—ఏమైనా ఉంటే మాట.) గడిపారు. తర్వాత మామయ్యకు ట్రాన్స్ఫరు అవడంతో తాను ఇక్కడికి వచ్చివేయవల్సి వచ్చింది. వేణు అనంతపురంలోను, తాను రాజమండ్రిలోను బి. ఎస్ సి. లో చేరారు. మొదటి సంవత్సరం అయిపోయింది. దురదృష్టవశాత్తూ తన తండ్రి రేపల్లెలో హఠాత్తుగా మరణించాడు. దానివల్ల కుటుంబ పరిస్థితులు సానుకూల పర్చుకోవడం కోసం మరొకటి సంవత్సరం చదువు మానవల్సి వచ్చింది. మళ్ళీ కాలేజీలు తెరిచేసరికి తనమామయ్య తిరిగి రాజమండ్రి ట్రాన్స్ఫరు అవడంవల్ల కాలేజీలో చేరి ఫైనలియరు చదవసాగాడు. అప్పటికే వేణు పట్టభద్రుడయ్యాడు. ఈ రెండేళ్ళు తామిద్దరి మధ్యా ఉత్తరాలు కట్టలకొద్దీ నడిచాయి. వాడిప్పుడు ఎమ్. ఎస్ సి. లో చేరడానికి ప్రయత్నాలు చేస్తున్నానని వ్రాసాడు. కాని, హఠాత్తుగా రాజమండ్రికి బయలుదేరివస్తున్నాడని వ్రాయడంగాని అంతుపట్టడం లేదు. ఇంతకీ అవస్థేమి వేణుకు అలో, కాదో తన కర్థం కావటం లేదు... సరే! ఎట్లాగా స్టేషనుకు వెళ్ళాలిగా! ఇప్పుడీ ఆలోచనలతో బుర్రబద్దలుకొట్టుకోవడ మెందుకు? అనుకొని బలవంతంగా నిద్రాదేవతను కౌగలించుకున్నాడు రామం.

మనస్సు వేణుమీదనే లగ్నమై ఉండటం వల్ల నాలుగంటలవరకు వేణుతోనే కలలో విహరించాడు రామం. ఒక్క ఉదుటున మెలకువవచ్చి నిద్ర ఎగిరిపోయింది. లేచి చూసి గబగబ కాలకృత్యాలు తీర్చుకొని డ్రెస్ చేసుకొని బయలుదేరాడు. ఈ మధ్య ఎప్పుడూ అంత తెల్లవారుఝామున బయటకు రాకపోవడంవల్ల అతనికి చలిగాలి రుచి తెలియలేదు. ఆ గాలికి శరీరం ముడుచుకుపోయినట్లయింది. గబగబ అడుగులు వేసుకుంటూ గోదావరి స్టేషను చేరాడు.

స్టేషను దగ్గర ఉన్న లక్ష్మీకేఫ్‌లోకి దూరి కలత నిద్రవల్ల కలిగిన బాధను ఉపశమింప చేసుకున్నాడు రామం. స్టేషన్‌లోకి వెళ్ళి రాజమండ్రీకి టిక్కెట్టు తీసుకున్నాడు. వేణు రైలు వస్తున్నాడని అతను (మనస్సులో-తనలో) నిశ్చయించుకున్నాడు. వేణును గోదావరి స్టేషనులోనే కలుసుకొని రాజమండ్రిలో దిగవచ్చని అతని అభిప్రాయం.

అప్పుడే అరుణకిరణాలు గోదావరి నదీ జలాల్లో ప్రతిబింబించి వింత కాంతుల్ని ప్రసరిస్తున్నాయి. బ్రిడ్జిమీద రైలు ఎప్పుడు కనిపిస్తుందా అనుకుంటూ రామం ప్లాట్‌ఫారం మీద పచార్లు చేయసాగాడు. అరగంటసేపు అట్లా తిరుగుతూనే ఉన్నాడు. ప్లాట్‌ఫారం పొడవు కొలవాలని అతనెన్నడూ అనుకోకపోయినా ఎక్స్‌పెరిమెంటల్ ఎర్రర్ లేకుండా నాల్గుసార్లు కొలిచాడు.

అప్పటికి జనతా ఎక్స్‌ప్రెస్ ఒక్కసారి అరిచి బ్రిడ్జిపైన ప్రత్యక్షమైంది. అంతకంతకూ దగ్గరౌతున్నా రామానికి క్షణాలు గంటల్లా గడుస్తున్నట్టే అనిపించింది. వేణు ముఖం ఏ కిటికీలోంచి కన్పిస్తుందా అని రామం కళ్ళు ఆత్రంగా పరికిస్తున్నాయి.

లాస్ట్ బట్ వన్ కంపార్ట్‌మెంటులో నిలబడి వేణు చేయూపుతున్నాడు. అది రామం గుర్తించాడు. ఇదరూ కళ్ళతోనే మాటాడుకున్నారు. రైలు ఆగగానే రామం ఆ కంపార్టుమెంటులో కెక్కాడు. ఇద్దరూ కౌగలించుకున్నంత పని చేశారు.

"ఏరా! ఏమిటీ నీ వైభవ టెలిగ్రామూ నువ్వూనూ!......" అన్నాడు రామం నవ్వుతూ.

"రాం ఫాదర్! స్టేషనుకు వచ్చావు కదరా! నన్ను చూశావు. ఇక నీ సందేహం నే నిందుకింత హఠాత్తుగా ఊడిపడ్డానా అని కదూ! ఐ హావ్ అప్పాయింటెడ్ హియర్ యాజ్ డెమన్ ఇన్ ఫిజిక్స్ డిపార్ట్మెంట్..." అని నవ్వాడు వేణు.

"గ్రేట్!" అని ఇంగ్లీషులో ఆశ్చర్యపోయాడు రామం. కొంతసేపటికి తేరుకొని "ఐ సీ. యూ డెమన్! అంటే ఇకనుంచి మాపాలిటి దెయ్యమన్నమాట నువ్వు. అదీ పటా! నాతో చదువుకుని నాకు చదువు చెప్పే డిమాన్స్ట్రేటరుగా వస్తున్నావన్న మాట! [illegible]. ఇక మేము బాగుపడ్డట్టే!" అన్నాడు రామం ఫ్రెంచిలో నిట్టూరుస్తూ.

వేణు తన ముఖకవళికలు మార్చి అర్థమైనట్లు తీవ్రంగా చూశాడు. "అరేయ్! నన్నట్లా తీసిపారెయ్యకురా! ఎంతైనా నీకు కాబోయే గురువుని. ఇక్కడ, అంటే రాజమండ్రి ఆర్ట్సు కాలేజీ పుత్రకాదు మంచి పేరొంత పడి జాతికి తెలియజేయాలని విన్నాడి. ఒక్క పోక లాక్ గా వారికి చిక్కడంటే ఆలోక లన్ని లాగిపారేస్తారుగా! పాహి, పాహి!"

"తథాస్తు!" అన్నాడు రామం.

ఇద్దరూ గలగల నవ్వుకున్నారు. అప్పటికి జనతా రాజమండ్రి స్టేషనులోనికి ప్రవేశించింది. సైకిలు రిక్షాలో ఇన్నీసుపేటలోని సూర్యనారాయణగారిల్లు చేరుకున్నారు. వేణును తన ఆత్మీయులకు పరిచయం చేశాడు రామం. క్షణంలోనే వేణు వాళ్ళతో చనువయిపోయాడు. స్నానాదులన్నీ పూర్తయ్యాయి. కొంతసేపు అంతా కబుర్లు చెప్పేసారు.

"ఇంతకీ మావాడు మామయ్యగారింట్లో ఉండి చదువుకుంటున్నాడంటే ఏ సీగానపెసూనాంబ పాపటయినా మీకు కూతురయి ఉంటుందనుకున్నాను" అన్నాడు వేణు.

ఒకరు దుకాణం యజమానిని "దుకాణంలో సబ్బులున్నాయా?" అని అడిగాడు.

దు. య.—లేవండి.

ఒకరు—హెయిర్ ఆయిల్ ఉందా?

దు. య.—లేదండి.

ఒకరు.—టూత్ పేస్టుందా?

దు. య.—లేదండి?

ఒకరు—పోనీ క్షౌరం కత్తులున్నాయా?

దు. య.—ఉన్నాయండి.

ఒకరు.—అయితే వేగం తలుపులు మూసి తాళాలు వేసేయండి.

పోతిశెట్టి అప్పలరాజు (మద్రాసు)

